సాక్షి పల్నాడు

గురువారం । 19 । అక్టోబర్ । 2023



మహాలక్ష్మీదేవి అలంకారం

గుంటూరు ఎడ్యుకేషన్: మల్లిఖార్జునపేటలోని గంగా భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి గుడిలో బుధవారం అమ్మవారు మహాలక్ష్మీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు.



బండ్లమ్మవారి సేవలో ఎమ్మెల్సీ

పిట్టలవానిపాలెం: చందోలు బగళాముఖి అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ జనార్దనరెడ్డి, ఏపీ ట్రాన్స్‌పోర్ట్ జేసీ కృష్ణవేణి దర్శించుకున్నారు.

మహాలక్ష్మీదేవిగా వీర్ల అంకాలమ్మ



కారెంపూడి: దసరా మహోత్సవాలలో భాగంగా కారెంపూడిలో వీర్ల అంకాలమ్మ తల్లి బుధవారం మహాలక్ష్మీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. తల్లికి నగదుతో అలంకారం చేశారు.

న్యూస్‌రీల్

అన్నపూర్ణాదేవిగా బాలచాముండేశ్వరి



అమరావతి: బాలచాముండిక సమేత అమరేశ్వరాలయంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం బాలచాముండేశ్వరి అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అర్చకులు అలంకరించారు. సహస్ర కుంకుమార్చన, దేవిఖడ్గమాల, త్రిశల, లలితా సహస్రనామార్చన, శ్రీచక్రార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ స్థానాచార్యుడు కౌశిక చంద్రశేఖరశర్మ అన్నపూర్ణాదేవి అలంకార విశిష్టతను వివరించారు. జ్వాలాముఖి, మహిషాసురమర్ధని అమ్మవార్లకూ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక వాసవీకన్యకాపరమేశ్వరి దేవాలయం, శ్రీకోదండ రామస్వామిదేవస్థానాలలో అమ్మవార్లకు ప్రత్యేక కుంకుమార్చనలు జరిగాయి.

నేడు 19 చోట్ల జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

నరసరావుపేట: జిల్లాలో గురువారం 19 ప్రదేశాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రవి బుధవారం సాయంత్రం పేర్కొన్నారు. అమరావతి మండలం అత్తలూరు పీహెచ్‌సీ దిడుగు గ్రామంలో, అచ్చంపేట మాదిపాడు పీహెచ్‌సీ తాళ్లచెరువు, పెదకూరపాడు 75తాళ్లూరు పీహెచ్‌సీ లింగంగుంట్ల, పిడుగురాళ్ల కరాలపాడు పీహెచ్‌సీ చెన్నాయపాలెం, రొంపిచర్ల రెడ్డిపాలెం పీహెచ్‌సీ అన్నవరంలో వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సత్తెనపల్లి ఫణిదెం పీహెచ్‌సీ పరిధిలోని రెంటపాళ్ల, శావల్యాపురం పీహెచ్‌సీ పొట్లూరు, వేల్పూర్తి శిరిగిరిపాడు పీహెచ్‌సీ కొత్త పుల్లారెడ్డిపురంలో శిబిరాలు జరుగుతాయని వివరించారు. వినుకొండ ఏనుగుపాలెం పీహెచ్‌సీ నరగాయపాలెం, చిలకలూరిపేట యూపీహెచ్‌సీ సుగాలి కాలనీలో, నరసరావుపేట షాలెంనగర్ పీహెచ్‌సీలో, సత్తెనపల్లి యుపీహెచ్‌సీ వడ్డవల్లి కాలనీలో, దాచేపల్లి యుపీహెచ్‌సీలో సురక్ష వైద్యశిబిరాలు ఉంటాయని వెల్లడించారు.

యార్డులో 25,832 బస్తాల మిర్చి విక్రయం



కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు బుధవారం 24,728 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 25,832 బస్తాల అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.10,000 నుంచి రూ.23,500 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.10,000 నుంచి 26,000 వరకు లభించింది. ఏసీ కామన్ రకం క్వింటాలుకు రూ.10,500 నుంచి రూ.23,000 వరకు పలికింది. ఏసీ ప్రత్యేక రకాల మిర్చికి రూ.13,600 నుంచి 26,000 వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.6,000 నుంచి రూ.14,500 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 9,112 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్; గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్ యార్డులో బుధవారం క్వింటా నిమ్మకాయల కనిష్ట ధర రూ.2,200, గరిష్ట ధర రూ.3,900, మోడల్ ధర రూ.2,900 వరకు పలికింది.

సాగునీటి సమాచారం



తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల) : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద బుధవారం 4,513 క్యూసెక్కులు విడుదల చేశారు. హైలెవల్ కాలువకు 216, బ్యాంక్ కెనాల్‌కు 1,021, తూర్పు కెనాల్‌కు 480, పశ్చిమ కెనాల్‌కు 154, నిజాంపట్నం కాలువకు 255, కొమ్మమూరు కాల్వకు 1,630 క్యూసెక్కులు విడుదల చేశారు.

కష్టాల నివృత్తికి చేదోడు

- నేడు జగనన్న చేదోడు నాలుగో విడత నగదు జమ
- 12,798 మందికి ఆర్థిక లబ్ధి
- రూ.12.79 కోట్ల మేర ప్రయోజనం



సాక్షి, నరసరావుపేట : ఆర్థికంగా చితికిపోయిన కుల వృత్తిదారులకు చేయూత ఇచ్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకం జగనన్న చేదోడు. దీనిలోభాగంగా రజక, నాయీబ్రాహ్మణ, దర్జీల సంక్షేమం కోసం ఏటా రూ.10 వేల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోంది. ఇప్పటికే మూడు విడతల్లో నగదు జమ చేయగా, నేడు లబ్ధిదారులకు నాలుగో విడత ఆర్థిక సహాయం అందనుంది. ఇప్పటికే వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో జియో ట్యాగింగ్ సర్వే ద్వారా లబ్ధిదారులను పూర్తి పారదర్శకతతో ఎంపిక చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు వేదికగా బటన్‌నొక్కి కులవృత్తిదారుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నారు. నరసరావుపేటలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లాస్థాయి కార్యక్రమం నిర్వహించనున్నారు.

గత మూడు విడతల్లో చేదోడు లబ్ధి ఇలా..

విడత	లబ్ధిదారుల సంఖ్య	నగదు లబ్ధి (రూ.కోట్లలో)
మొదటి	7,529	7.53
రెండో	10,402	10.40
మూడో	12,751	12.75
నాలుగో (నేడు)	12,798	12.79
మొత్తం	43,471	43.47

అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ లబ్ధి



జగనన్న చేదోడు పథకం లబ్ధిదారులకు నాలుగో విడత నగదు గురువారం జమ కానుంది. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఎటువంటి వివక్ష లేకుండా లబ్ధి చేకూరుస్తున్నాం. ఏదైనా సాంకేతిక కారణాల వల్ల అర్హత ఉండి నగదు రాకపోతే ద్వైవార్షిక లబ్ధిలో భాగంగా మరో అవకాశం ఉంది. అటువంటి వారు స్థానిక సచివాలయం సిబ్బందిని సంప్రదించవచ్చు.

– డి.దుర్గాబాయి, బీసీ కార్పొరేషన్ ఈడీ

జిల్లాలో 12,798 మంది అర్హులు

జగనన్న చేదోడు పథకానికి జిల్లాలో 12,798 మంది రజకలు, దర్జీలు, నాయీ బ్రాహ్మణులు అర్హత సాధించారు. వీరందరి ఖాతాల్లో గురువారం రూ.10,000 చొప్పున ప్రభుత్వం జమ చేయనుంది. ఇప్పటికే ఈ పథకం ద్వారా జగనన్న ప్రభుత్వం మూడు విడతల్లో రూ.30.68 కోట్ల మేర లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చింది.

తొలి ఏడాది నుంచే సంక్షేమ పథకాలు



వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచే ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నారు. ఏటా దర్జీలకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందించి కష్టాలు తీరుస్తున్నారు. ఇది ప్రజా సంక్షేమ ప్రభుత్వం.

– షేక్ మస్తాన్‌వలీ, దర్జీ , గోళ్లపాడు, ముప్పాళ్ల మండలం

నాలుగోసారి ఆర్థిక సాయం పొందనున్నా



జగనన్న చేదోడు పథకం ద్వారా ఇప్పటికే మూడు దఫాలు ఆర్థిక సహాయం పొందాను. తాజాగా మరోసారి అర్హత సాధించానని వలంటీర్ తెలిపారు. ఈ పథకం ద్వారా నాయీబ్రాహ్మణ సోదరులకు ఎంతో ప్రయోజనం కలగనుంది. అధికారం చేపట్టిన రోజు నుంచి ఈ ప్రభుత్వం నాయిబ్రాహ్మణులకు అండగా నిలుస్తోంది.

– డి.సైదారావు, నాయీబ్రాహ్మణ నాయకుడు, దాచేపల్లి

కులవృత్తులకు అండ



రోజురోజుకూ చితికిపోతున్న కులవృత్తులకు జగనన్న ప్రభుత్వం అండగా నిలుస్తోంది. వారి కష్టాలను గుర్తించి ఏటా రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేస్తోంది. పని మానుకొని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఇంటి వద్దకే వలంటీర్ వచ్చి పథకానికి అర్హత కలిగించారు.

– అదిరాల పేరయ్య, రజక, గురజాల పట్టణం

ఈ ఏడాది నుంచి నాలుగేళ్ల ఆనర్స్ డిగ్రీ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య పి.రాజశేఖర్

ఏఎన్‌యూ : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలో ఈ ఏడాది నుంచి నాలుగేళ్ల ఆనర్స్ డిగ్రీని ప్రవేశపెడుతున్నామని వీసీ ఆచార్య పి. రాజశేఖర్ అన్నారు. విశ్వవిద్యాలయంలో బుధవారం జరిగిన డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్, బిఓఎస్ చైర్మన్‌లు, ఆయా విభాగాధిపతుల సమావేశంలో వీసీ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ఏడాది నుంచి డిగ్రీ కోర్సులను నాలుగేళ్ల కాల వ్యవధితో నిర్వహిస్తామన్నారు. ఈ ఆనర్స్ డిగ్రీ కోర్సును రెండు విభాగాలుగా విభజించినట్లు తెలిపారు. గతంలో డిగ్రీ కోర్సులు చదివేవారు మూడు సబ్జెక్టులను ఎంచుకొని డిగ్రీ కోర్సును పూర్తి చేసేవారు. అయితే ప్రస్తుతం వచ్చిన మార్పుల్లో ఒకే సబ్జెక్టు మీద మూడేళ్ల డిగ్రీ చదివి నాలుగో ఏడాది ఆనర్స్ బై రీసెర్చ్ కింద చేరే అవకాశాలు కల్పించనున్నామని చెప్పారు. మూడేళ్ళలో డిగ్రీలో 75 శాతం మెరిట్ ఉన్న వారికే ఆనర్స్ బై రీసెర్చ్‌లో ప్రవేశాలు కల్పించనున్నామని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, వేదికపై ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి, పార్టీ సమన్వయకర్త కత్తెర సురేష్ తదితరులు

కార్యకర్త కాలర్ ఎగరేసేలా
జగనన్న పాలన

- నాలుగున్నరేళ్లలో 98 శాతం హామీలు నెరవేర్చాం
- 26 నుంచి తెనాలి వేదికగా సామాజిక బస్సు యాత్ర ప్రారంభం
- తాడికొండ నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశంలో రాజ్యసభ సభ్యులు, పార్టీ రీజనల్ కో–ఆర్డినేటర్ ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి

తాడికొండ: ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 98 శాతం నెరవేర్చిన ఘనత మన ప్రభుత్వానిదని, ప్రతి కార్యకర్త కాలర్ ఎగరేసేలా జగనన్న పాలన ఉందని రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్ సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి చెప్పారు. బుధవారం తాడికొండలోని షిర్డీసాయి పర్తిసాయి కల్యాణ మండపంలో నిర్వహించిన సామాజిక బస్సు యాత్ర సన్నాహక నియోజకవర్గస్థాయి విస్తృత సమావేశంలో అయోధ్యరామిరెడ్డి ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈనెల 26 నుంచి సామాజిక బస్సు యాత్ర తెనాలి నుంచి ప్రారంభమవుతుందని వివరించారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావం నుంచి పనిచేసిన నాయకులు, కార్యకర్తలే పార్టీకి పునాది అని, పార్టీ కోసం కష్టపడి నష్టపోయిన వారు ఉన్నారని, వారందరికీ తప్పక న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. నాలుగున్నరేళ్ల పాలనలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్ని కష్టనష్టాలు వచ్చినా ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేర్చారని, ఈ విషయాన్ని సామాజిక బస్సు యాత్ర ద్వారా ప్రజలకు తెలియజేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ అన్నివర్గాలకు సమన్యాయం చేసిన జగనన్న వారిని ఆర్థికంగా బలవంతులను చేశారనడంలో సందేహం లేదన్నారు. పేదలకు అండగా నిలిచే పార్టీ వైఎస్సార్ సీపీ అని, అందరూ కలిసికట్టుగా పనిచేసి 2024లో పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు.

సామాజిక న్యాయం జగనన్నతోనే సాధ్యం

ఏపీ ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి, వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జి కత్తెర సురేష్ కుమార్ మాట్లాడుతూ సామాజిక న్యాయం జగనన్నతోనే సాధ్యమని చెప్పారు. జగనన్న పాలన దేశానికే ఆదర్శం అన్నారు. అంబేడ్కర్ కన్న కలలు ఏపీలో సఫలీకృతమవుతున్నాయనడంలో సందేహం లేదన్నారు. విద్య, వైద్య రంగాలను ప్రజలకు చేరువ చేసిన ఘనత జగనన్నదేనని స్పష్టం చేశారు. ఇంగ్లిషు మీడియం విద్యతో పేద పిల్లలు భవిష్యత్తులో విదేశాల్లో డాలర్ల పంట పండించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఫిరంగిపురం, మేడికొండూరు జెడ్పీటీసీలు దాసరి కత్తిరేణమ్మ, మేడికొండూరు ఎంపీపీ మన్నవ స్వప్న, తాడికొండ మార్కెట్ యార్డు చైర్మన్ చిమటా పూర్ణచంద్రరావు, అగ్నికుల క్షత్రియ రాష్ట్ర డైరెక్టర్ కె.ఏడుకొండలు, పార్టీ మండల అధ్యక్షులు బొర్రా వెంకటేశ్వరరెడ్డి, మార్పుల శివరామిరెడ్డి, తాళ్ళూరి వంశీ, కొప్పుల శేషగిరిరావు, జేసీఎస్ మండల కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భరతనాట్యం చేస్తున్న లక్ష్మీవసుంధర

విద్యుత్ దీపాల వెలుగులో ఇంద్రకీలాద్రి (ఇన్‌సెట్) మహాలక్ష్మి అలంకరణలో కనకదుర్గమ్మ

మహాలక్ష్మి.. అమృత స్వరూపిణి

లోక స్థితికారిణిగా ధన, ధాన్య, ధైర్య, విజయ, విద్య, సౌభాగ్య, సంతాన, గజ లక్ష్ములుగా వరాలు ప్రసాదించే అష్ట లక్ష్మి సమష్టిరూపమైన అమృత స్వరూపిణిగా కనకదుర్గమ్మ బుధవారం మహాలక్ష్మీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఇంద్రకీలాద్రిపై అమ్మవారి ప్రధాన ఆలయం చుట్టూ అష్టలక్ష్ములు కొలువై ఉన్నారు. శ్రీ మహాలక్ష్మీదేవి అమ్మవారిని దర్శించడం వల్ల ఐశ్వర్యప్రాప్తి, విజయం లభిస్తాయని భక్తుల నమ్మకం. శ్రీ దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా మహాలక్ష్మి అలంకారంలో జగన్మాతను భక్తులు దర్శించుకుని తరించారు.

- మహాలక్ష్మిగా దుర్గమ్మ దర్శనం
- అమ్మవారి సేవలో పలువురు ప్రముఖులు
- మూలా నక్షత్రం ఏర్పాట్ల పరిశీలన

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంపై జరుగుతున్న శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో నాలుగో రోజైన బుధవారం కనకదుర్గ అమ్మవారు శ్రీమహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మహాలక్ష్మీదేవి అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. సర్వ దర్శనంతో పాటు రూ.100, రూ.300, రూ.500 టికెట్ల క్యూలైన్‌లో భక్తులు బారులుతీరి కనిపించారు. తెల్లవారుజామున నాలుగు గంటలకు అమ్మవారి దర్శనం ప్రారంభ మవగా రాత్రి 11 గంటల వరకు కొనసాగింది. తెల్లవారుజామున రద్దీ అధికంగా కనిపిం చింది. ఉదయం ఏడు నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు రద్దీ ఓ మోస్తరుగా ఉంది. మరో వైపు వీఐపీలను సైతం టికెట్లు ఉంటేనే కొండపైకి అనుమతించారు. అమ్మ వారికి నిర్వహించిన ప్రత్యేక కుంకుమార్చన తొలి షిఫ్టులో 146 మంది, రెండో షిఫ్టులో 107 మంది ఉభయదాతలు పాల్గొన్నారు. ప్రత్యేక ఖడ్గ మాలార్చన, ప్రత్యేక చండీ హోమం , ప్రత్యేక శ్రీచక్ర నవార్చనలోనూ ఉభయదాతలు విశేషంగా పాల్గొన్నారు. ప్రత్యేక ఆర్జిత సేవల్లో పాల్గొన్న ఉభయదాతలను అదనపు క్యూలైన్ ద్వారా అమ్మవారి దర్శనానికి అనుమతించారు. సాయంత్రం అమ్మవారికి నిర్వహించిన పంచహారతుల సేవలోనూ పలువురు ప్రముఖులు, ఆలయ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



మూలా నక్షత్రం ఏర్పాట్లపై సమీక్ష

అమ్మవారి ఆలయానికి చేరు కున్న దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఆనంతరం మూలా నక్షత్రం ఏర్పాట్లపై మంత్రి కొట్టు సత్యనారాయణ, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, సీపీ టి.కె.రాణా, ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈఓ కె.ఎస్.రామారావు సమీక్ష నిర్వహించారు. అంతరాలయంతోపాటు ఆలయ పరిసరాల్లో తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు.

దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు

మహాలక్ష్మీదేవి అలంకారంలో దుర్గమ్మను బుధవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. దేవదాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.కరికాలవలవన్, దేవదాయ శాఖ కమిషనర్ శ్రీరాము సత్యనారాయణ, ఏపీఎస్ ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్న అనంతరం ప్రముఖులకు ఫెస్టివల్ ఆఫీసర్ ఆజాద్, ఆలయ అధికారులు, అర్చకులు ప్రసాదాలను అందజేశారు.



లడ్డూ ప్రసాదాన్ని సిద్ధం చేస్తున్న కార్మికులు

మూలా నక్షత్రం రోజు వీఐపీ దర్శనాలు రద్దు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): దసరా ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 20వ తేదీన దుర్గమ్మ సన్నిధిలో మూలానక్షత్రం పర్వదినాన్ని పురస్కరించుకొని ఎటువంటి వీఐపీ దర్శనాలు ఉండవని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు ప్రకటించారు. అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం రోజు రాష్ట్ర నలుమూలల నుంచి దాదాపు రెండున్నర లక్షల మంది భక్తులు అమ్మవారి దర్శనం కోసం తరలి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆ రోజు వీఐపీ అంతరాలయం దర్శనాలను రద్దు చేశామన్నారు. కొండ పైకి ఎటువంటి వాహనాలనూ అనుమతించబోమని స్పష్టం చేశారు. కేవలం క్యూలైన్ల ద్వారా మాత్రమే భక్తులు అమ్మవారి దర్శనం చేసుకోవాలని సూచించారు. వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో ఇబ్బంది పడే వారు వేరే రోజు దర్శనానికి రావాలని కోరారు.

దుర్గగుడిపై నేడు

- తెల్లవారు జామున నాలుగు గంటలకు అమ్మవారి దర్శనం ప్రారంభం
- ఉదయం ఐదు గంటల నుంచి ప్రత్యేక ఖడ్గమాలార్చన
- ఉదయం ఏడు, పది గంటలకు ప్రత్యేక కుంకుమార్చన
- ఉదయం ఎనిమిది గంటలకు ప్రత్యేక శ్రీచక్ర నవార్చన
- ఉదయం ఎనిమిది గంటలకు ప్రత్యేక చండీహోమం
- సాయంత్రం ఆరు గంటలకు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల నగరోత్సవం
- సాయంత్రం 6.30 నుంచి 7.30 గంటల వరకు అమ్మవారికి మహానివేదన, పంచ హారతులు, వేద స్వస్తి
- రాత్రి 11 గంటల వరకు అమ్మవారి దర్శనం



కనులపండువగా నగరోత్సవం

దసరా ఉత్సవాల్లో భాగంగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల నగరోత్సవం బుధవారం సాయంత్రం కనుల పండువగా జరిగింది. మల్లికార్జున స్వామి వారి ఆలయం సమీపంలోని యాగశాల వద్ద శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపు ప్రారంభమైంది. మేళతాళాలు, మంగళవాయిద్యాలు, భక్త జనుల కోలాట నృత్యాల నడుమ నగరోత్సవం కొనసాగింది. కేరళ వాయిద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహా మండపం, కనకదుర్గనగర్, రథం సెంటర్, వినాయకుడి గుడి మీదగా ఘాట్ రోడ్డు నుంచి ఊరేగింపు తిరిగి అమ్మవారి ఆలయానికి చేరుకుంది. ఆలయ ప్రాంగణంలోని రాజగోపురం ఎదుట ఉత్సవ మూర్తులకు ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఊరేగింపులో పెద్ద ఎత్తున భక్తులు, ఉభయదాతలు పాల్గొన్నారు.

'ధన'లక్ష్మి..



మంగళగిరి: దేవీ శరన్నవ రాత్రుల మహోత్సవాలలో భాగంగా నగరంలోని పార్కు రోడ్డు ఒకటో లైనులో ఏర్పాటు చేసి అమ్మవారిని రూ.5లక్షలతో అలంకరించారు. బుధవారం అమ్మవారు ధనలక్ష్మీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వగా, భక్తులు పెద్దసంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.







28న క్రోసూరులో మెగా జాబ్ మేళా



జాబ్‌మేళా పోస్టర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

క్రోసూరు: ఈనెల 28వ తేదీ స్కిల్ డెవలప్‌మెంట్ మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. జాబ్ మేళా పోస్టర్లను బుధవారం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు గుంటూరులోని ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ క్రోసూరు జెడ్పీ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ వారి ఆధ్వర్యంలో ఈనెల 28న మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నామన్నారు. సుమారు 15 కంపెనీలు 500 పైగా ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, బీటెక్ ఎంబీఏ చదివిన వారు మేళాకు హాజరుకావాలని సూచించారు. పెదకూరపాడు నియోజకవర్గంలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలన్నారు. అక్టోబర్ 28న ఉదయం 9గంటల నుంచి రిజిస్ట్రేషన్ చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు. గ్రీన్‌టెక్ ఇండస్ట్రీస్, హెటిరో డ్రగ్స్, స్కిల్ క్రాఫ్ట్, మదర్సన్ సుమీ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, యొకోహామా, జయలక్ష్మి ఆటోమేటివ్స్, వంటి కంపెనీలు మెగా జాబ్ మేళాలో పాల్గొంటున్నట్లు వివరించారు. డీఎస్‌డీఓ కె.సంజీవరావు, ఏడీఏస్‌డీఓ రామాంజనేయులు, డీపీఓ రవీంద్రనాయక్ పాల్గొన్నారు.

20, 21 తేదీలలో కేఎల్‌యూలో జాతీయ సాంకేతిక సదస్సు



'సమ్యక్ ' పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కేఎల్ వర్సిటీ బాధ్యులు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్):విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించే లక్ష్యంతో కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతీయ స్థాయి సాంకేతిక ఉత్సవం సమ్యక్ ఈ నెల 20,21 తేదీలలో వడ్డేశ్వరంలోని గ్రీన్ ఫీల్డ్ క్యాంపస్‌లో జరుగుతుందని వైస్ చాన్స్‌లర్ డాక్టర్ జి.పార్థసారథివర్మ తెలిపారు. విజయవాడ మ్యూజియం రోడ్డులోని కేఎల్ పరిపాలన కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ సాంకేతిక సదస్సుకు దేశవ్యాప్తంగా ఆయా కళాశాలలు, యూనివర్సిటీలకు చెందిన 15 వేల మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకున్నారని పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, సదస్సులు, విద్యార్థుల ప్రదర్శనలతో రెండు రోజుల పాటు ఈ సదస్సు పండుగలా సాగుతుందన్నారు. విద్యార్థుల నాయకత్వాన్ని కనబరిచేలా విద్యార్థులే కమిటీలుగా ఏర్పడి సమ్యక్ అనే సాంకేతిక సదస్సును నిర్వహిస్తున్నట్లు వివరించారు. 12 ఏళ్లుగా కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ విద్యార్థులు వారసత్వంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. సమ్యక్‌కు చైర్మన్‌లుగా డాక్టర్ ఎ.శ్రీనాథ్, డాక్టర్ బి.జయకుమార్ సింగ్, కన్వీనర్‌లుగా డాక్టర్ ఎం.సుమన్, డాక్టర్ టి.పవన్‌కుమార్, డాక్టర్ అమరేంద్ర, డాక్టర్ పి.వెంకటేశ్వర్లు వ్యవహరిస్తారని తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్ మాట్లాడుతూ.. అత్యంత వైభవంగా జరిగే సమ్యక్ కేఎల్ విద్యార్థుల ప్రజ్ఞ, పాటవాలకు నిదర్శనమన్నారు. సమ్యక్ నిర్వహిస్తున్న కేఎల్‌యూ విద్యార్థుల కమిటీ సభ్యుడు వినయ్ మాట్లాడుతూ.. ప్రాంతాలు, విశ్వవిద్యాలయాలు, కళాశాలలు అనే తారతమ్యం లేకుండా దేశ వ్యాప్తంగా ఉన్న ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ విద్యార్థులందరూ ఒకే వేదిక మీద జరుపుకొనే సాంకేతిక పండుగ సమ్యక్ అని వివరించారు. డాక్టర్ ఎ.వి.ఎస్.ప్రసాద్, డాక్టర్ ఎస్.వెంకట్‌రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, చరిష్మ, ఆస్రిత తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ లక్ష్యం

- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు
- బృగుబండలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం



బృగుబండ గ్రామంలో మందుల కిట్ పంపిణీ చేస్తున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం బృగుబండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా పేదలు కూడా సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యయ ప్రయాసలైనప్పటికీ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను అమలు చేస్తున్నారన్నారు. ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు హాజరయ్యే వృద్ధులపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్యశిబిరాన్ని సందర్శించి రోగులకు అందుతున్న సేవలను పర్యవేక్షించారు. రోగులకు మందుల కిట్‌లు అందజేశారు. అలాగే ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యూట్రిషన్ స్టాల్‌ను పరిశీలించి అంగన్‌వాడీ కార్యకర్తలతో మాట్లాడారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ ఎస్‌వీఎస్ సాయితేజరెడ్డి, డాక్టర్ యు.ఎస్.ఎల్.కవిత, డాక్టర్ సరస్వతి, డాక్టర్ రాజమోహన్ రెడ్డిలు 210 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. మెరుగైన వైద్యం కోసం 14 మందిని ఉన్నత ఆసుపత్రులకు రిఫర్ చేశారు. 615 మందికి ల్యాబ్ పరీక్షలు నిర్వహించారు. ఆప్తమాలజిస్ట్ ఎం.కాశీబాబు 135 మందికి నేత్ర వైద్యపరీక్షలు నిర్వహించి 89 మందికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. 12 మందికి కాటరాక్ట్ పరీక్షలు నిమిత్తం సిఫార్సు చేశారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమరావు, సర్పంచ్ గండు పద్మావతి, ఎంపీటీసీ అన్నదాసు శ్రీనివాసరావు, నాయకులు చిలకా జైపాల్, అచ్యుత శివప్రసాద్, ఇనుకొల్లు దేశిబాబు, అన్నదాసు శ్రీహరి, చందూ సాంబశివరావు, తులవ కొండలు, దుగ్గి రాంబాబు, ఎంపీడీఓ జీవీ సత్యనారాయణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్వర్ణలత, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

షూటింగ్‌లో జాతీయస్థాయిలో మూడోస్థానం



సత్తాచాటిన దాలరాజు హరిప్రియ

నాదెండ్ల: సాతులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని దాలరాజు హరిప్రియ టీమ్ జాతీయస్థాయిలో షూటింగ్ పోటీల్లో మూడో స్థానం సాధించింది. ఈ నెల 14–16 తేదీల వరకు న్యూఢిల్లీలో జరిగిన షూటింగ్ పోటీల్లో హరిప్రియ టీమ్ మూడోస్థానం సాధించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని హెచ్ఎం వెంకటరావు, పలువురు ఉపాధ్యాయులు విద్యార్థి హరిప్రియను అభినందించారు. రానున్న రోజుల్లో మరింత సత్తాచాటి మొదటిస్థానాన్ని కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు.

జిల్లా పరిషత్ స్థలాల పరిశీలన



నిరుపయోగంగా ఉన్న గెస్ట్‌హౌస్‌ను పరిశీలిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా

సత్తెనపల్లి: పట్టణంలోని జిల్లా పరిషత్‌కు చెందిన విలువైన స్థలాలను గుంటూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా బుధవారం పరిశీలించారు. పట్టణంలోని గుంటూరు రోడ్డులోని అయ్యప్ప స్వామి దేవాలయం పక్కన గల జిల్లా పరిషత్ స్థలంలో నిరుపయోగంగా ఉన్న జడ్పీ గెస్ట్‌హౌస్‌ను పరిశీలించారు. దానిని వాడుకలోకి తీసుకురావడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా గల జడ్పీ స్థలంలో ఎంతోకాలంగా పేదలు ఇళ్లు నిర్మించుకొని నివసిస్తుండటంతో ఆ స్థలాన్ని పరిశీలించారు. మున్సిపల్ కార్యాలయం ఎదురు జడ్పీ స్థలంలో ఎన్నో ఏళ్లుగా పేదలు ఇళ్లు నిర్మించుకొని పట్టాలు మంజూరు చేయాలని కోరుతున్న నేపథ్యంలో అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ ఏఓ బసవకుమారి, జిల్లా పరిషత్ అధికారులు, తదితరులు ఉన్నారు.

తాడికొండ అడ్డరోడ్డులో జడ్పీ భూముల పరిశీలన...

తాడికొండ: తాడికొండ అడ్డరోడ్డులోని జిల్లా పరిషత్ భూముల ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని ఉమ్మడి గుంటూరు జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా సూచించారు. బుధవారం ఆక్రమణదారుల వద్దకు స్వయంగా వెళ్లి మాట్లాడిన ఆమె జడ్పీ స్థలంలో షాపింగ్ కాంప్లెక్ నిర్మాణం చేయాల్సి ఉందని, కట్టడాలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేదంటే తామే తొలగించాల్సి వస్తుందని తెలిపారు. తాడికొండ ఎంపీడీఓ అత్తోట దీప్తి, తహసీల్దార్ జీవీఎస్ ఫణీంద్ర బాబు, ఎస్‌ఐ నాగార్జున పాల్గొన్నారు.

గుర్తుతెలియని ఇరువురు వ్యక్తుల మధ్య ఘర్షణ

ఒకరు మృతి

పట్నంబజారు: ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తుల మధ్య జరిగిన ఘర్షణలో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన గుంటూరు నగరంలో చోటు చేసుకుంది. కొత్తపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు రైల్వేస్టేషన్ రోడ్డులోని న్యూ అజంతా లాడ్జి వద్ద ఇద్దరు వ్యక్తులు రోడ్డుపైన బుధవారం ఉదయం ఒక వ్యక్తికి సంబంధించిన బ్యాగును మృతిచెందిన వ్యక్తి లాక్కునే ప్రయత్నం చేశాడు. ఈక్రమంలో మరో వ్యక్తి మృతిచెందిన వ్యక్తిని రాయితో తలపై బలంగా మోదడంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కొత్తపేట పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌లోని మార్చురీకి తరలించారు. నిందితుడి ఆచూకీ కోసం గాలిస్తున్నారు. వీఆర్‌ఓ ఎస్.సంగీతరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

62 కిలోల గంజాయి పట్టివేత



మంగళగిరి: నగర పరిధిలోని కాజ టోల్‌గేట్ వద్ద రూ.6లక్షల విలువైన గంజాయిని ఎస్ఈబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఈబీ సీఐ మారయ్యబాబు తెలిపిన వివరాల మేరకు కాజ టోల్ ప్లాజా వద్ద బుధవారం వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా కారులో తరలిస్తున్న రూ.6లక్షల విలువైన 62 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఒడిశా నుంచి కేరళకు గంజాయి తరలిస్తున్న కేరళ రాష్ట్రం కొల్లాం జిల్లాకు చెందిన ముగ్గురు నిందితులు షిజు, శరత్, బుద్దాల రామకృష్ణలను అదుపులోకి తీసుకున్నామని, ఒడిశా నుంచి గంజాయి సరఫరా చేస్తున్న నిందితుడు రోమాల గణేష్‌పై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. తనిఖీలలో ఎస్ఈబీ అడిషనల్ సూపరింటెండెంట్ డీఎస్ మహేష్, ఎస్ఈబీ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

భావితరాలకు అందించే బహుమతి అదే..

- ప్రముఖ కథారచయిత మంచికంటి వెంకటేశ్వరరెడ్డి
- యడ్లపాడుకు చేరిన మరో గ్రంథాలయ ఉద్యమయాత్ర
- తిమ్మాపురం, యడ్లపాడు గ్రామాల్లోని వీధుల్లో ర్యాలీ



సదస్సులో మాట్లాడుతున్న ప్రముఖ కథా రచయిత మంచికంటి

యడ్లపాడు: అక్షరం ఒక ఆయుధమని..దాన్ని అందించే అద్భుత అస్త్రమే పుస్తకమని ప్రముఖ కథా రచయిత మంచికంటి వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఈనెల 15న ప్రకాశం జిల్లా ఒంగోలు నుంచి 'మరో గ్రంథాలయ ఉద్యమం' పేరిట చేపట్టిన యాత్ర బుధవారం యడ్లపాడు మండలాన్ని చేరుకుంది. యాత్రా బృందానికి యడ్లపాడు పీఆర్ విజ్ఞాన కేంద్ర బాధ్యులు నూతలపాటి కాళిదాసు, జనవిజ్ఞాన వేదిక చిలకలూరిపేట నియోజకవర్గ అధ్యక్షురాలు చెరుకూరి సృజన, జరుగుల శంకరావు, యడ్లపాడు శాఖా గ్రంథాలయ పాలకులు చేవూరి అంజమ్మ స్వాగతం పలికారు. ముందుగా తిమ్మాపురం, యడ్లపాడు గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో పుస్తక పఠనం, గ్రంథాలయాల ఆవశ్యకతపై నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం యడ్లపాడులోని నారాయణ హైస్కూల్, స్టేజీ సెంటర్లోని పీఆర్ విజ్ఞాన కేంద్రంలోని గ్రంథాలయాలను బృందం సందర్శించి ఆయా లైబ్రరీ వివరాలు, సందర్శకులు, అక్కడ ఉన్న పుస్తక విషయాలను తెలుసుకున్నారు. అక్కడి నుంచి మెయిన్ బజార్‌లోని శాఖా గ్రంథాలయాన్ని చేరుకుని అక్కడే సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

మొబైల్ వద్దు...పుస్తకం ముద్దు

ప్రతి పిల్లవాడి చేతిలో సెల్‌ఫోన్‌కు బదులు పుస్తకం ..ప్రతిగ్రామంలో గ్రంథాలయం ఉండేలా చైతన్యం చేయడమే 'మరో గ్రంథాలయ ఉద్యమయాత్ర' ఏకైక లక్ష్యమని యాత్రికుడు, రచయిత మంచికంటి వెంకటేశ్వరరెడ్డి చెప్పారు. సెల్‌ఫోన్ ద్వారా శారీరక, మానసిక, ఆర్థిక ఇబ్బందులు ఉంటాయని, అదే పుస్తక పఠనం వలన ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా మంచి నిద్రతో పాటు జ్ఞాన సముపార్జన లభిస్తుందన్నారు. ఫలితంగా ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో గొప్ప విజయాలను సాధించేందుకు అవి ఎంతగానో దోహదపడతాయన్నారు. పిల్లలకు ప్రమాదకరమైన ఎలక్ట్రానిక్, బైక్, సెల్‌ఫోన్లకు బదులు పుస్తకాలను కానుకలుగా ఇచ్చి వాటిపై ఇష్టత పెరిగేలా తల్లిదండ్రులు, గురువులు తమవంతు బాధ్యతగా చేయాలన్నారు. పిల్లల జీవితాల్లో కుటుంబం, సమాజం నుంచి నిత్యం ఎదురయ్యే అన్ని రకాల సమస్యలకు ఏకైక పరిష్కార మార్గాన్ని పుస్తకమే చూపుతుందన్నారు. కార్యక్రమంలో యాత్ర బాధ్యుడు చావలి సుధాకర్, స్థానిక పెద్దలు ముత్తవరపు కృష్ణ, జరుగుల శంకరరావు, మానుకొండ రామారావు, పిల్లుట్ల సాంబశివరావు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బెంగాల్ జట్టుపై హైదరాబాద్ విజయం

మంగళగిరి: నగర పరిధిలోని నవులూరు అమరావతి టౌన్‌షిప్‌లో కల అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో సోమవారం జరిగిన వినూ మన్కడ్ అండర్ –19 పురుషుల క్రికెట్‌లో బెంగాల్ జట్టుపై హైదరాబాద్ జట్టు 27 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న హైదరాబాద్ జట్టు 47.3 ఓవర్లలో 235 పరుగులకు ఆలౌటైంది. అనంతరం ఛేదనకు దిగిన బెంగాల్ జట్టు 48.01 ఓవర్లలో 208 పరుగులు మాత్రమే చేసి ఆలౌటైంది.

రేపటి నుంచి వీణా అవార్డులు

తృతీయ జాతీయ పద్యనాటక/ సాంఘిక నాటికల పోటీలు

తెనాలి: కళల కాణాచి-తెనాలి, వేదగంగోత్రి ఫౌండేషన్-విజయవాడ సంయుక్తంగా వీణా అవార్డ్స్ పేరుతో నిర్వహిస్తున్న తృతీయ జాతీయ స్థాయి పద్య నాటక, సాంఘిక నాటికల పోటీలు ఈనెల 20వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. గత రెండేళ్లుగా పద్యనాటక పోటీలు, సాంఘిక నాటికల పోటీలను వేర్వేరుగా నిర్వహిస్తున్న సంస్థలు, ఈసారి రెండింటిని కలిపి పోటీలను జరపటం విశేషం. 24వ తేదీ వరకు అయిదు రోజులపాటు ఉదయం నుంచి రాత్రి వరకు జరిగే ఈ పోటీల్లో ప్రత్యేక ప్రదర్శనలుగా సాంఘిక నాటకాలకు స్థానం కల్పించటం మరో విశేషం. వచ్చే ఏడాది నుంచి సాంఘిక నాటకాలను కూడా పోటీల్లో చేరుస్తామని కళల కాణాచి వ్యవస్థాపకుడు, ప్రముఖ సినీరచయిత డాక్టర్ సాయిమాధవ్ బుర్రా చెప్పారు. పోటీల వివరాలకొస్తే. తొలిరోజైన 20వ తేదీ ఉదయం 9.45 గంటలకు ప్రముఖ రంగస్థల కళాకారిణి బుర్రా జయలక్ష్మి జ్యోతిప్రజ్వలన, అనంతరం సాంస్కృతిక ప్రదర్శనల తదుపరి 10.30 గంటలకు శ్రీకళానికేతన్, హైదరాబాద్ వారి 'వసంత రాజీయం', మధ్యాహ్నం 2 గంటలకు ఉషోదయ నాట్యమండలి, చెరుకుపల్లి వారి 'మోహినీ భస్మాసుర' పద్యనాటకాలను ప్రదర్శిస్తారు. సాయంత్రం 5 గంటలకు మిత్ర క్రియేషన్స్, హైదరాబాద్ వారి 'ఇంపోస్టర్స్' సాంఘిక నాటకం ప్రత్యేక ప్రదర్శన ఉంటుంది. 6.45 గంటలకు జరిగే సభలో ప్రముఖ రంగస్థల నటుడు, రచయిత, దర్శకుడు నెమలికంటి తారక రామారావుకు పద్మభూషణ్ ఏఆర్ కృష్ణ జాతీయ రంగస్థల పురస్కారాన్ని ప్రదానం చేస్తారు. పోటీల నాటక/నాటికలతో ముద్రించిన విపంచి పుస్తకాన్ని సంస్కృతి, గుంటూరు అధ్యక్షుడు సత్రాజు బాలచందర్ ఆవిష్కరిస్తారు. సభానంతరం 8.15 గంటలకు చైతన్య కళాభారతి, కరీంనగర్ వారి 'స్వప్నం రాల్చిన అమృతం' నాటికను ప్రదర్శిస్తారు. 21న శ్రీవినాయక నాట్యమండలి, రేణిగుంటవారి 'మహారథి కర్ణ', శ్రీకళాధరి నటధామం, పాలకొల్లు వారి 'కారే రాజులు...రాజ్యముల్ కలుగవే' పద్య నాటకాలు, క్షీరసాగర మధనం సాంఘిక నాటకం, సాంఘిక నాటిక 'రాత' ఉంటాయి. 22న హైదరాబాద్ సమాజంచే 'శ్రీస్వామి అయ్యప్ప', కాకినాడ వారిచే 'నర్తనశాల' పద్యనాటకాలు, గుంటూరువారి 'ఇంద్రప్రస్థం' సాంఘిక నాటకం, హైదరాబాద్ వారి 'మాట్లాడుకుందాం' సాంఘిక నాటిక ప్రదర్శనలుంటాయి.

23న విశాఖపట్నం వారి 'శ్రీకాంత కృష్ణమాచార్య' పద్యనాటకం, 'జారుడు మెట్లు (ప్రత్యేక ప్రదర్శన), ఇబ్రహీంపట్నంవారి 'ఎనిమీ', 'మూల్యం' సాంఘిక నాటికలను ప్రదర్శిస్తారు.

చివరిరోజైన 24న మధ్యాహ్నం 2.30కు సాంఘిక నాటిక 'ది గిఫ్ట్'తో ఆరంభిస్తారు. 4.15కు గుంటూరు వారి 'అమృతహస్తం' నాటకం ఉంటాయి. ముగింపు సభలో ప్రముఖ రంగస్థల నటుడు బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి జాతీయ పురస్కారాన్ని నెల్లూరుకు చెందిన ప్రముఖ పౌరాణిక పద్యనటుడు పొన్నాల రామసుబ్బారెడ్డికి ప్రదానం చేస్తారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ డిగ్రీ (BA, B.Com, BBA, B.Sc) తప్పినవారికి డైరెక్ట్‌గా డిసెంబర్-2023లో జరుగు పరీక్షల ద్వారా పూర్తి చేసుకునే అవకాశం. ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వారికి కూడా మంచి అవకాశం. 7386406839

■ 10th, ఇంటర్(ఒకేసంIIలో), డిగ్రీ(1-3సంIIలో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ, సంప్ర॥శ్రీవెంకటేశ్వర ఇనిస్టిట్యూట్, 2/11 బ్రాడీపేట,Gnt॥8008145999

ADMISSIONS

■ Spot Admi: B.Com Comp app, History, Econ Spec Eng, PLNM, Degree College, Opp: ANU Free: MS.Office 1st yr. Web Tech 2nd, Digitalization 3rd yr. ✆ 9642656449

■ Spot Admi: B.Sc Com - Sci or Electronics, BBA, PLNM Degree College, Opp: ANU Free: Python/ MS.Office 1st yr. Web Tech 2nd, JAVA 3rd yr. ✆ 9642656449

REAL ESTATE

FLAT FOR SALE

■ గుంటూరు, అమరావతిరోడ్, గోరంట్ల, సాయి బాబా టెంపుల్ ప్రక్క లైన్. RK సాయి సౌర అపార్ట్‌మెంట్ తూర్పు ఫేసింగ్‌లో 1020చ.అ 2BHK ఫ్లాట్ అమ్మబడును. రెడీ టు ఆకుపై 9177649780

■ గుంటూరు బృందావన్ గార్డెన్స్ ZUDIO షోరూం ప్రక్క వీధిలో 'రాఘవ' అపార్ట్‌మెంట్స్ ఫేజ్-2, 1stఫ్లోర్ నందు 2BHK ఫ్లాట్ నెం. 608 అమ్మకానికి కలదు. కన్‌స్ట్రక్షన్ ఏరియా 640 SFT & ల్యాండ్ షేర్ 34-6 SQ యార్డ్స్ ✆ 91820 81904, 98666 82222

SHOP FOR SALE

■ అన్నపూర్ణ ఫ్లాట్ కాంప్లెక్స్ షాపు నెం 20 గ్రౌండ్ ఫ్లోర్ అమ్మకమునకు కలదు. మెట్రో ప్రక్కన, విజయవాడ రోడ్, గుంటూరు. సంII 9849197563

PLOT FOR SALE

■ 22సెంట్లు 8లక్షలకే దసరా ఆఫర్‌గా రిజిస్ట్రేషన్ ఫ్రీ. ఒకే పెట్టుబడిపై 3 ఆదాయాలు+ప్రాపర్టీ అద్దంకి దగ్గరలో అవకాడో, మహాగని, శ్రీగంధం 5సంII నుండి లక్షలలో ఆదాయం. 9490517088

■ దసరా Spl Offer : రిజిస్ట్రేషన్ చార్జెస్ ఫ్రీ. ఇంద్రవనం @ అద్దంకి 22 సెంట్స్ 90 మొక్కలతో డ్రిప్ ఇరిగేషన్ సదుపాయంతో ధర కేవలం రూ.7 లక్షలు మాత్రమే. ఫోన్ : 89781 62222

■ 22 సెంట్లు 6.50 లక్షలకే (దసరా ఆఫర్) ప్రకాశంజిల్లా, ముండ్లమూరు దగ్గరలో 4 సం.గల ఎర్రచందనం మొక్కలతో పూర్తి డెవలప్‌మెంట్స్, ఫ్లాట్ రిజిస్ట్రేషన్ సంప్ర॥ ✆ 79010 92222.

SERVICES

■ వ్యక్తిగత వ్యవసాయ భూములకు పర్సనల్ రైతులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు మొదలగు వారికి ఆర్థిక సలహాలు మరియు సహాయం చేయబడును. సంప్ర: 9084063557

BUSINESS OFFER

■ కేవలం 756/-రూపాయలతో మా వద్ద ఒకేసారి కిరాణా(గ్రోసరీ) ఐటమ్స్ కొనండి. ప్రతిరోజు ఆదాయం వచ్చే అవకాశం పొందండి. 8639753829, 7869753929

■ కంపెనీ ప్రాపర్టీ అన్ని రకముల బిజినెస్, ప్రాపర్టీ, పర్సనల్, అగ్రికల్చర్, టేకోవర్ కొరకు DSA & ఏజెంట్స్ కావలెను. Salary + Commission. ఫోన్ : 9990752820

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్ పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. Ph: 9310515624, 8800496710

■ ప్రముఖ కంపెనీలో పని చేయుటకు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన వారు Agents గా కావలెను. ఫోన్ : 7015828102

■ మేము మీ వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్నాము. అలాగే ఏజెంట్లను కూడా ఆహ్వానిస్తున్నాము. Ph: 9092692403

CHANGE OF NAME

■ I Tirumalaprasad pandi,R/o 88-8-2991, Sitaramanagar, Nallapadu Road, Guntur, my minor dauthter's name changed Jayasri (old name) to Tanvee Pandi(New name)

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో ఇతర ప్రైవేటు సంస్థలలో ఉన్నది విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). సంప్ర॥ 7416484247

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నది విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 88024 89999

WANTED

■ ప్రముఖ రియల్ఎస్టేట్ సంస్థనందు డోర్ టు డోర్ మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ M/Fకావలెను.అ:10th ఆపైన, వ:18-35సంII జీతం:12000 ✆ 7569525898, 7004197266

■ Don Bosco ITI, Guntur Requires an instuctor / teacher for an electrical trade. Qul: ITI with CTI or Diploma or B.Tech ✆ 9444328844

■ నరసరావుపేటలోని Internet మరియు Pancard సెంటర్ నందు పనిచేయుటకు స్త్రీ/పుIIలు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. 9652544569, 7075589587

■ నరసరావుపేట ఆయుర్వేద మందుల తయారీ కంపెనీలో పనిచేయుటకు స్త్రీలు మరియు రిప్రజెంటేటివ్స్ కొరకు పురుషులు కావలెను. సంప్ర: 9441472217

■ ప్రముఖ సంస్థలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వ: 55 సంII లోపు ఆకర్షణీయమైన జీతం. గుంటూరు. 9121181888, 8019319597

■ అకౌంట్స్ మేనేజర్, అకౌంటెంట్ కావలెను. డిగ్రీ, 5 సంIIలు కంప్యూటర్ అకౌంట్స్‌పై అనుభవం, GST రిటర్న్స్ తెలిసిన వారికి ప్రాధాన్యత. రెజ్యూములను hoatvtjobs@gmail.com కు పంపగలరు.

■ వెంటనే కావలెను. Ltd, MNC కంపెనీల్లో రిసెప్షనిస్ట్,టెలికాలర్స్,డేటాఎంట్రీ, సూపర్‌వైజర్స్, అకౌంటెంట్స్, ఆఫీస్ క్లర్క్స్, మనీరికవరీ, ఆఫీసు బాయ్స్, హెల్పర్స్. Qul: 10th-PG. 7993976590

■ Wanted Marketing Executives & Campus Incharges to work in Sri Medha College located at Gnt. Salary basad on experience. 9248746001

■ Green Power Solar Solutions వసంతరాయపురం 2వ లైనులో వర్క్ చేయుటకు డెమో సేల్స్ గార్ల్స్-15, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్-15, సేల్స్ మేనేజర్స్-15. 9398951638, 8341887776

■ తెనాలిలోని ప్రముఖ ఇంటీరియర్స్, డోర్స్ & ఫ్లైవుడ్ షోరూం నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అనుభవం బట్టి మంచిజీతం. 97001 00385

■ ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థ నందు P/T, F/T పనిచేయుటకు ఆసక్తి గల స్త్రీ/పు॥ అభ్యర్థులు కావలెను. సంప్ర: 9515980476, 9653675378

■ గుంటూరు, అరండల్‌పేట నందు త్వరలో ప్రారంభం కానున్న ఫ్యాబ్రిక్ డిజైనర్ షోరూం నందు కంచి పట్టు శారీస్, డిజైనర్ ఫ్యాబ్రిక్స్ & మ్యాచింగ్స్, మెన్ షూటింగ్ & షర్టింగ్ విభాగాల యందు అనుభవం కలిగి వాక్ చాతుర్యంగల యువతీ యువకులు కావలెను. 9030906032

■ గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్ రైల్వే గేటు దగ్గర HP పెట్రోల్ బంక్ నందు పంపుబాయ్స్ గర్ల్స్, సూ॥వైజర్స్ కావలెను & రిటైల్ షాపులో పని చేయుటకు సేల్స్‌గర్ల్స్ కావలెను ✆8555894744

■ Wanted mother teachers (Nur, Lkg and Ukg) and primary incharge sumedha high school, Nggo's colony, Main road, Gnt. 9440884154

■ నరసరావుపేటలోని కలెక్టర్ ఆఫీస్ ఎదురు Tea వనమ్ Tea స్టాల్ నందు పనిచేయుటకు యువతి/ యువకులు కావలెను. 8గం॥ డ్యూటీ, జీతం: 11000/- మరియు సీనియర్ ఫాస్ట్‌ఫుడ్ మాస్టర్ కావలెను. 9000626464

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926.

■ ప్రముఖ కంపెనీలో చేయుటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, CCTV టెక్నీషియన్స్ కావలెను. డిప్లొమా అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వబడును. ✆ 93987 28839, 88852 45677

■ రామకృష్ణ గ్రూపు (AP NO-1) VJA, HYD. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, ఇంటి/ వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్స్ కావలెను, భోజనం+వసతి+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 92814 52828, 92814 52833

■ పెందోలు (బాపట్ల దగ్గర)లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 10,000. సంప్రదించండి: శ్రీరాజరాజేశ్వరి సెక్యూరిటీ సర్వీసెస్. సెల్ : 93941 99198, 80082 02789.

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520.

■ మంగళగిరి నందు ప్రముఖ పరిశ్రమలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు, హౌస్ కీపింగ్ వర్కర్స్ కావలెను. సంప్ర॥ ✆ 98489 77496, 92980 11777.

■ చీరాల ITC డిస్ట్రిబ్యూటర్ వద్ద పనిచేయుటకు గోడౌన్ ఇన్‌చార్జ్-2, కంప్యూటర్ ఆపరేటర్స్-2, డ్రైవర్స్-2, సేల్స్‌మేన్స్-2 కావలెను. ✆ 99011 26688.

■ Seron Laboratories Pvt Ltd, Chennai. A Well Established Pharmaceutical Company Requires Medical Representatives for The HQ Guntur with 1-2 years Exp. Interested Candidates Contact: 9600091356/ 9840422539. mail:seronlaboratories@gmail.com

■ మెడ్ ప్లస్ ఫార్మసీ బాపట్ల జిల్లాలోని రేపల్లె, బాపట్ల యందు మెడికల్ షాప్‌లో పని చేయుటకు ఫార్మసిస్ట్ (PCI కలిగినా) D/B/M ఫార్మసీ మరియు మెడికల్ షాప్‌లో అనుభవం కలవారు కావలెను. ఫోన్ : 8498062399, 7680005077

■ హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీవసతి + భోజనం. జీ: 16k. Ph: 9640648899/ 9640528899



